నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

సోమవారం 2 అక్టోబర్ 2023 MONDAY, OCTOBER 2, 2023 | KHAMMAM | పేజీలు PAGES : 12




కల్లూరు : సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

# కేసీఆర్‌కు జేజేలు

## 'దళితబంధు' జీవో జారీ పట్ల దళితుల సంబురాలు

- సత్తుపల్లి నియోజకవర్గం, బోనకల్లు మండలంలో ఊరూరా అంబరాన్నంటిన వేడుకలు
- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు, పూలాభిషేకాలు
- బోనకల్లులో 1,500 బైక్‌లతో భారీ ర్యాలీ
- అభినవ అంబేద్కర్ కేసీఆర్ : ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య
- దళిత బాంధవుడు కేసీఆర్ : జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు



మధిర : ర్యాలీలో జీపుపై ప్రదర్శనగా వస్తున్న నాయకులు, కార్యకర్తలు

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దళితులు జేజేలు పలికారు. సత్తుపల్లి నియోజకవర్గం, బోనకల్లు మండలంలోని దళితులందరికీ దళితబంధు పథకం వర్తింపచేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల ఆదివారం ఊరూరా సంబురాలు అంబరాన్నంటాయి. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర చిత్రపటాలకు క్షీరాభిషేకాలు, పూలాభిషేకాలు చేశారు. కల్లూరు మండలం చిన్నకోరుకొండిలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. బోనకల్లు మండలంలోని 22 గ్రామాల నుంచి దళితులు పెద్దఎత్తున రావినూతల గ్రామం నుంచి బోనకల్లు వరకు 1,500 మోటార్‌సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి బోనకల్లు దళితకాలనీలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

- నమస్తే నెట్‌వర్క్

మధ్య పేజీలో..

## కేసీఆరే తెలంగాణ ప్రజలకు గ్యారెంటీ

- బీఆర్‌ఎస్ పార్టీయే తెలంగాణ సమాజానికి వారంటీ
- కాంగ్రెస్ కహానీలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- రూ.2.42 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మధ్య పేజీలో..



బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి పువ్వాడ అజయ్

## మీ బిడ్డగా చెప్పిన మాటను నిలబెట్టుకుంటా..

- మాయ మాటలు చెప్పేవారిని నమ్మకండి
- పాలేరులో వార్ వన్‌సైడే.. ఎలక్షన్ వన్‌సైడే
- ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి
- నేలకొండపల్లిలో పలు అభివృద్ధి పనుల ప్రారంభం

8



సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఇస్తున్న ఎమ్మెల్యే కందాళ

## ఆరు నూరైనా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్‌ఎస్సే

- కాంగ్రెస్ 6 గ్యారెంటీలు ప్రజలను బురిడీ కొట్టించడానికే
- సంక్షేమ పథకాలే కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేస్తాయి
- రాష్ట్రంలో ప్రభుత్వ ఫలాలు అందని కుటుంబం లేదు
- కలిసి కట్టుగా పనిచేస్తే జిల్లాల్లో పదికి పది గెలుస్తాం
- ఎంపీ నామా, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే రాములు నాయక్

వివరాలు 08లో..



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ నామా నాగేశ్వరరావు, వేదికపై ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే రాములు నాయక్, ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్

మెరుగైన వైద్యం

## ఆదరణ ఘనం



- ప్రజలకు విశిష్ట సేవలందిస్తున్న బోనకల్లు పీహెచ్‌సీ
- గతంలోకంటే పెరుగుతున్న ఔట్ పేషెంట్
- 'ఆరోగ్య మహిళ' అమలులో ముందంజ
- వైద్యసేవలకు అనేక పురస్కారాలు అందుకున్న వైద్యులు

మధ్య పేజీలో..

8

## బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు

- పార్టీలో చేరిన వారికి అండగా ఉంటాం
- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- నకిరిపేటలో 100 కుటుంబాలు చేరిక
- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన విప్



నకిరిపేటలో పార్టీలో చేరిన వారితో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు